నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
రంగారెడ్డి
మంగళవారం | సెప్టెంబర్ 17 2024 | www.navatelangana.com

గణనాథునికి బాలింగ్ గౌతమ్ గౌడ్ పూజలు



హఫీజ్‌పేట్ డివిజన్‌లోని జనప్రియనగర్, జనప్రియ 4వ ఫేజ్, ప్రకాష్‌నగర్ కాలనీ, అంబేద్కర్‌నగర్ కాలనీ, మాదినగూడ కాలనీల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాల్లో బాలింగ్ గౌతమ్‌గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నవతెలంగాణ-చందానగర్

గణపతి లడ్డూ దక్కించుకున్న బొప్పిడి గోపాల్



నవతెలంగాణ-ఆమనగల్

కడ్తాల్ మండలంలోని రావిచేడ్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యులు బొప్పిడి గోపాల్ గణపతి లడ్డూను దక్కించుకున్నారు. గ్రామంలో గౌరీనందన యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరునికి సోమవారం నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన లడ్డూ వేలం పాటలో బొప్పిడి గోపా ల్ రూ.56 వేలకు 7 కిలోల గణపయ్య లడ్డూను కైవసం చేసుకున్నారు. కార్యక్రమ నిర్వాహకులు బొప్పిడిని పూల మాలలు శాలువాలతో సన్మానించి లడ్డూను అందజేశా రు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యక్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

లడ్డు వేలం



నవతెలంగాణ-గండిపేట

బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ కిస్మత్‌పూర్ గ్రామం శ్రీకృష్ణ కాలనీ గణేష్ మండపం ప్రతిష్టించిన గణనాథుని లడ్డును కురుమ సంఘం నాయకులు బుడిగెల బాబురావు రూ.55 వేలకు కైవసం చేసుకున్నారు.

రూ.లక్ష పలికిన లడ్డు



నవతెలంగాణ-గండిపేట

నార్సింగి మున్సిపాలిటీలోని 8వ వార్డులో రూ.1,1100లకు దుద్దు ఆకాష్ లడ్డును కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ప్రతి ప్రవీణ్‌కుమార్, కాలనీవాసులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

రూ.16 లక్షలు పలికిన లడ్డు



నవతెలంగాణ-గండిపేట్

మణికొండ మున్సిపాలిటీలోని అల్కాపూర్‌లో వినాయకుడి లడ్డు రూ. 16 లక్షలు పలికింది. అల్కాపూర్ ప్రణీత్ కాన్సెప్ట్ గేటెడ్ కమ్యూనిటీలో ప్రణీత్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ పిఎస్ సురేష్ వినాయకుడి లడ్డుని దక్కించుకున్నాడు.

లడ్డు దక్కించుకున్న శివముదిరాజ్



నవతెలంగాణ-గండిపేట్

నార్సింగ్ మున్సిపాలిటీ వట్టినాగులపల్లి గ్రామంలో జై భవాని యూత్ అసోసియేషన్ వినాయకుడి లడ్డును రూ.2లక్షల పదివేలకు సోమయాల శివ ముదిరాజ్ కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జై భవాని యూత్ అసోసియేషన్ సభ్యులు గణేష్ సింగ్, నాయకులు, యువకులు పాల్గొన్నారు

పెద్దషాపూర్‌లో రూ.2లక్షలకు లడ్డును దక్కించుకున్న ఎం.కృష్ణకుమార్‌యాదవ్




నవతెలంగాణ-శంషాబాద్

గణపతి నిమజ్జనోత్సవంలో భాగంగా నిర్వహిస్తున్న లడ్డూల వేలం పాటలో ప్రజలు ఆసక్తి చూపుతున్నారు. శంషాబాద్ మండల పరిధిలోని పెద్ద షాపూర్ గ్రామంలో శివ రామాంజనేయ స్వామి ఆలయంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. నిమజ్జనోత్సవంలో భాగంగా రెండు లడ్డులకు వేలంపాట నిర్వహించారు. మొదటి లడ్డును రూ.2 లక్షలకు మంచి కృష్ణకుమార్‌యాదవ్, రెండవ లడ్డు కేశంపేట నవీన్ ముదిరాజ్ రూ.56 వేలకు దక్కించుకున్నారు. వేలం పాటలో పాల్గొని లడ్డు దక్కించు కున్న ఇద్దరిని మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్యముదిరాజ్ ఘనంగా సన్మా నించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చెక్కల చంద్రశేఖర్ ముదిరాజ్, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



బానిసత్వంపై బంధూక్





- బాంచనన్న బతుకుల నుంచే తిరుగుబాటు
- భూమి, భుక్తి, వెట్టిచాకిరి విముక్తికై పోరు
- కమ్యూనిస్టుల నేతృత్వంలో సాయుధ పోరాటం
- వెంట నడిచిన సబ్బండ వర్గాలు
- దొరల గడీలను బద్దలు కొట్టిన ఎర్రదండు
- పల్లెలు విడిచిన భూస్వాములు
- లక్షల ఎకరాల్లో భూ పంపిణీ
- రాచకొండ కేంద్రంగా రంగారెడ్డి జిల్లా ఉద్యమం
- భీంరెడ్డి రాంరెడ్డి, కాసం కృష్ణమూర్తి, పోచమోని జంగయ్య నాయకత్వం
- నేడు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట దినోత్సవం

'బాంఛన్ కాల్మొక్త' అన్న చేతులే బంధూక్ పట్టాయి. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం తిరుగుబాటు చేశాయి. సాయుధ పోరుకు సమర శంఖం పూరించాయి. ఈ పోరును ఎర్రజెండా గుండెలకు హద్దుకుంది. ఎర్రదండు ముందుండి పోరాటానికి ఊపిరి పోసింది. నిజాం నవాబుకు, రజాకార్లకు, భూస్వాములకు, దోపిడీదారులకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేశారు. గ్రామాల్లో దొరల గడీలను బద్దలు కొట్టారు. ఎన్నో గ్రామాలకు విముక్తి కల్పించారు. స్వేచ్ఛ గాలిని పీల్చారు. లక్షలాది ఎకరాల్లో భూములు పంచారు. ఈ పోరాటంలో ఎందరో తమ ప్రాణాలను విడిచి అమరులయ్యాయి. ఆ మహా ఉజ్వల పోరాటమే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం. ఈ పోరాటానికి రంగారెడ్డి జిల్లా కేంద్ర బిందువుగా నిలిచింది. రాచకొండ అగ్నికణమై మండింది. అమరుల త్యాగ ఫలితంగా రైతాంగ పోరాటం విజయం సాధించింది. ఎర్రజెండా రెపరెపలాడింది. నేడు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం.

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నాయకత్వం కీలక భూమిక పోషించింది. రాచకొండ కేంద్రంగా పుచ్చలపల్లి సుందరయ్య నాయకత్వ స్ఫూర్తితో భీంరెడ్డి రాంరెడ్డి, చంద్ర రాజేశ్వర్, కాసం కృష్ణ మూర్తిలు సాయుధ పోరాటానికి నాయకత్వం వహించారు. అక్కడి నుంచే తమ దళానికి పెంచుకుంటూ రంగారెడ్డి జిల్లా ప్రాంతంలో ఉద్యమాన్ని విస్తరించారు. కౌలు రైతులు, కూలీలు, సబ్బండ వర్గాలపై అనాటి భూస్వాములు, పెత్తం దార్లు వ్యవహరిస్తున్న తీరుకు వ్యతిరేకంగా ఉద్యమిస్తూ వారి ఆగడాలను తిప్పికొట్టేందుకు వీరోచిత పోరాటం చేశారు.

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో వేలాది మంది ఉద్యమ నాయకులు, కౌలు రైతులు, పేద ప్రజలను నిజాం సైన్యం పొట్టన పెట్టుకుంది. భూ పోరాటంలో భాగంగా ఆరుట్ల గ్రామంలో కోమటి లింగయ్య, చెన్నరెడ్డిగూడెంకు చెందిన హనుమంతు కౌలు రైతులను రజకారులు చిత్ర హింసలు పెట్టి చంపారు. ఇలాంటి ఘటనలు జిల్లాలో ఎన్నో జరిగాయి. మంచాల మండలం నోముల గ్రామానికి చెందిన హనుమంతును జైల్లో పెట్టి కనీసం తాగునీరు ఇవ్వకుండ జైల్లోనే మరణించే విధంగా కఠినమైన శిక్షలు విధించింది. ఇలా ఎందరో మహనీయులు సాయుధ పోరాటంలో అమరులైయ్యారు. అమరుల త్యాగం, వారి పోరాట పటిమ నిజాం పాలనను అంతమొందించింది. వెట్టి చాకిరీకి విముక్తి కల్పించింది.

శివన్నగూడెం కేంద్రంగా ఉన్న రజకారుల క్యాంపుల్లో కౌలు రైతులను బంధించి చిత్ర హింసలకు గురిచేశారు. ఆ సమయంలో కమ్యూనిస్టు దళాలు రజాకారుల క్యాంపుపై మెరుపు దాడులు చేశారు. రజాకారుల వద్ద బంధీగా ఉన్న కౌలు రైతులు సోమయ్య, మల్లయ్యలను రక్షించారు. కానీ భూస్వాములకు ఎదురు తిరిగిన కౌలు రైతులను రజాకారులు సజీవ ఖననం చేశారు. బోడకొండ ఖిల్లా ప్రాంతంలో కౌలు రైతులను వారితోనే బొంద తీయించి అదే గోతిలో సజీవంగా పాతిపెట్టారు. ఈ ఘటనతో జిల్లాలో ఉద్యమం ఊపందుకుంది.

ఇబ్రహీంపట్నం, మంచాల, యాచారం, మాడ్గుల, తదితర ప్రాంతాల్లో యువత ఉద్యమంలో పాల్గొని ఆయా ప్రాంతాల్లో భూస్వాములకు ముచ్చేమటలు పట్టించారు. బర్ల శివయ్య పోచబోయిన జంగయ్య, అడివయ్య, పోచయ్య ఆరుట్ల గ్రామానికి చెందిన దానయ్య సాయుధ పోరాటంలో కీలక భూమిక పోషిస్తూ ఈ ప్రాంత ప్రజల్లో చైతన్యాన్ని నింపారు. శివన్నగూడెం రజాకారుల క్యాంప్‌పై దాడి చేసి భూస్వాముల భూములను పేదలకు పంపిణీ చేశారు. లోయపల్లి, అందోడ తాండ, ఎల్లమ్మ తాండలో దున్నే వాడిదే భూమి అన్న నినాదంతో భూ స్వాముల భూముల్లో ఎర్రజెండాలు పాతి వేలాది ఎకరాలు నిరుపేద దళిత, గిరిజనులకు పంపిణీ చేశారు.

ఉజ్వల పోరాటం

లెవి ధాన్యాన్ని వసూలు చేయకుండా అడ్డుకోవడం, పటేల్, పట్వార్‌ల వద్ద గల రికార్డులను లాక్కోవడం, పన్ను వసూలు నిరాకరించడం, పన్నులు చెల్లించకుండా ఉండటం పెద్ద ఎత్తున సాగింది. ఒక వెల్లువలా ప్రజలు కదిలారు. దీంతో ప్రభుత్వం గడగడలాడిపోయింది. ఈ నేపథ్యంలో 1947లో ఆయుధాల సేకరణకు పార్టీ పిలుపు నిచ్చింది. జాగీరుదార్లు, దేశ్‌ముఖ్‌ల గడీల మీద పడి ఆ యుధాలు లాక్కోవడం సాయుధ గెరిల్లా పోరాటం ప్రారంభమైంది. నిజాం రజాకారుల క్యాంపులను తుడిచిపెట్టారు. ఈ ప్రాంతంలో ఉండి కార్యకలాపాలు సాగించాలని, రాచ కొండ గుట్టల్లో రక్షణ తీసుకోవాలని కృష్ణమూర్తికి సుందరయ్య చెప్పారు. ఆయన సూచన మేరకు కృష్ణమూర్తి రంగారెడ్డి జిల్లా రాచకొండ ప్రాంతానికి వెళ్ళి అక్కడ దళాలను సిద్ధం చేసి గ్రామాల్లోకి వెళ్లి ప్రదర్శనలు చేశారు. ఆ ప్రాంతంలో ప్రజలు కమ్యూనిస్టులంటే భయపడేవారు. అలాంటి ప్రజల దగ్గరకు వెళ్లి 'సంఘం అంటే ఏమిటి.. కమ్యూనిస్టు పార్టీ ఏం చెబుతుంది. ఎవరి కోసం పోరాడుతుంది, మిలటరీ దాడుల నుంచి రక్షణ తీసుకోవడం కోసం వచ్చాం. మాకు వ్యతిరేకంగా పెత్తందారులు చెప్పింది వినకండి' అని ప్రజలందరినీ చైతన్యం చేశారు. అనంతరం గ్రామాల్లో ఒక నిర్మాణ యంత్రాంగాన్ని సృష్టించారు. వారితో శత్రువులపై పోరాడి విజయం సాధించారు.

నిజాం నియంత పాలనను మట్టుపెట్టింది కమ్యూనిస్టులే..

ఫ్యూడల్ వ్యవస్థ నుంచి ప్రజలను విముక్తి పరిచిన చరిత్ర ముమ్మమాటికీ కమ్యూనిస్టులదే. ఎవరెన్నీ కల్పిత కథలు రాసుకున్న ప్రజలు నమ్మరు. ఆనాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం నేటి ఉద్యమాలకు స్ఫూర్తి. ప్రస్తుతం దేశంలో, రాష్ట్రంలో కొనసాగుతున్న నిర్బంధ పాలనకు వ్యతిరేకంగా భవిష్యత్‌లో ఉద్యమాలు చేపట్టి ప్రజలకు విముక్తి కల్పించడమే.. నిజాం సర్కార్‌కు వ్యతిరేకంగా పోరాటం చేస్తూ అమరత్వం పొందిన నాయకులకు మనం అర్పించే నిజమైన నివాళి.

- కాడిగళ్ల భాస్కర్ , సీపీఐ(ఎం)
రంగారెడ్డి జిల్లా కార్యదర్శి

ప్రజా సంక్షేమానికి కృషి చేస్తాం



- చైర్‌పర్సన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్
- రూ.50 లక్షలతో సీసీరోడ్డు పనులు

నవతెలంగాణ-గండిపేట్

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కృషి చేస్తోందని నార్సింగి చైర్‌పర్సన్ మైలారం నాగపూర్ణశ్రీనివాస్ అన్నారు. సోమవారం నార్సింగ్ మున్సిపాలిటీ మంచిరే వుల గ్రామంలో రూ.50 లక్షల మున్సిపాలిటీ నిధులతో సీసీరోడ్డు పనులకు శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నార్సింగ్ మున్సిపాలిటీని ఆదర్శంగా చేసేందుకు కృషి చేస్తామన్నారు. ప్రజా అవసరాల మేరకు వార్డుల్లో మౌలిక వసతులను కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రధాన సమస్యల ను పరిష్కరించేందుకు పాలకవర్గ సభ్యుల నిర్ణయం మేరకు పనిచేస్తామన్నారు. పెండిం గ్‌లో ఉన్న పనులను రాబోయే రోజుల్లో దశలవారీగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పద్మ వీరరెడ్డి, వైస్ మాజీ ఎంపీపీ లంకల పాపిరెడ్డి, డైరెక్టర్ అశోక్‌రెడ్డి, మాజీ వార్డు సభ్యులు దామోదర్‌రెడ్డి, నాయకులు వడ్ల వీరాచారి, మహేష్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, వర్క్ ఇన్‌స్పెక్టర్ కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

యువత స్వయం ఉపాధితో ఎదగాలి

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొంపల్లి అనంతరెడ్డి, ఎస్ఐ నర్సింగ్ రావు



నవతెలంగాణ-మొయినాబాద్

యువత స్వయం ఉపాధితో ఎదిగినప్పుడే సమాజంలో మంచి గుర్తింపు, గౌరవం లభిస్తుందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొంపల్లి అనంతరెడ్డి, ఎస్ఐ నర్సింగ్‌రావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ని హైదరాబాద్ బస్సు స్టాప్ పక్కన స్థానిక ఎలుకగుడా గ్రామస్తులు ఆలూరి ప్రవీణ్ మేకప్ స్టూడియో అండ్ బ్యూటీ పార్లర్‌ని ప్రారంభించారు. స్టూడియో వ్యవస్థాపకులు ప్రవీణ్ మాట్లాడుతూ అన్ని రకాల వివా హ శుభకార్యాలకు ఫొటో షూట్‌లకు ప్రవీణ్ మేకప్ స్టూడియో అండ్ బ్యూటీ పార్లర్ నిరంతరం అందుబాటులో ఉంటుందని తెలిపారు.కార్యక్రమంలో తల్లిదండ్రులు, బంధువులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నిమజ్జనం





సాంప్రదాయం వెల్లివిరిసే..



నవతెలంగాణ-ఆమనగల్

వినాయక విగ్రహాల నిమజ్జన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఊరేగింపు నిర్వహించి, ఆటపాటలతో వినాయకులను నిమజ్జనం చేశారు. ఈ ఊరేగింపుల్లో మహిళలు, యువతీ, యువకులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ప్రత్యేక దుస్తుల్లో ఆడిపాడారు. మైసిగండిలో సాంప్రదాయ దుస్తులతో వినాయక నిమజ్జనంలో యువతీ, యువకులు పాల్గొన్నారు.





నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వికారాబాద్
2
మంగళవారం | సెప్టెంబర్ 17 2024 | www.navatelangana.com

అన్నప్రసాద వితరణలో పలువురు నేతలు



నవతెలంగాణ-శేరిలింగంపల్లి
శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మార్తాండనగర్‌లో నిర్వహించిన అన్నదాన ప్రసాదానికి ముఖ్యాతిథిగా బీజేపీ నాయకులు రవికుమార్ యాదవ్, సీనియర్ నాయకులు గంగల చంద్రశేఖర్ యాదవ్, సంజీవరావు, నవీన్‌రెడ్డి, అనిల్ పటేల్, నరేందర్ యాదవ్ పాల్గొన్నారు.

గ్రామీణ విలేకరుల సంక్షేమ కమిటీ సభ్యులుగా శ్రీనివాస్ చారి



నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్
టీయూడబ్ల్యూజే రాష్ట్ర సబ్ కమిటీ గ్రామీణ విలేకరుల సంక్షేమ కమిటీ సభ్యులుగా వికారాబాద్ జిల్లా యూనియన్ అధ్యక్షులు అక్రిడేషన్ కమిటీ సభ్యులు శ్రీనివాసచారిని నియమిస్తూ రాష్ట్ర యూనియన్ కార్యవర్గ సమావేశం నిర్ణయం తీసుకున్నది. ఈ నియామకాన్ని సంబంధించి నియామక పత్రాన్ని రాష్ట్ర టీయూడబ్ల్యూజే అధ్యక్షులు విరహత్ అలీకి సోమవారం అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర యూనియన్ కోశాధికారి వెంకట్ రెడ్డి మేడ్చల్ జిల్లా యూనియన్ అధ్యక్షులు బాలరాజ్ రంగారెడ్డి జిల్లా యూనియన్ ప్రధాన కార్యదర్శి వెంకటరామిరెడ్డి ఉన్నారు.

కాలనీల్లో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

- కాంగ్రెస్ ఇన్‌చార్జి జగదీశ్వర్ గౌడ్



నవతెలంగాణ-శేరిలింగంపల్లి
కాలనీల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని కాంగ్రెస్ ఇన్‌చార్జి జగదీశ్వర్ గౌడ్ అన్నారు. గచ్చిబౌలి డివిజన్ నియోజకవర్గంపరిధిలోని డబుల్ బెడ్రూం అసోసియేషన్ సభ్యులతో కాలనీలో ఉన్న నెలకొన్న మౌలికవసతుల అభివృద్ధిపై కాలనీ అసోసియేషన్ సభ్యులతో కలసి ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కాంగ్రెస్ పెద్దల దృష్టికి తీసుకువెళ్లి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. తన దృష్టికి వచ్చే ప్రతి అంశాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి ప్రజలకు మంచి జరిగేలా చూస్తానని తెలిపారు. గెలుపోటములకు అతీతంగా ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటానని అన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు సయ్యద్ గౌస్, భరత్, కార్తిక్, రవి, శ్రీనివాస్, ప్రసాద్, కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

'వినాయకుడి ఆశీస్సులు ప్రజలపై ఉండాలి'

నవతెలంగాణ-శేరిలింగంపల్లి



గణేష్ నవరాత్రుల సందర్భంగా అల్లాదుర్గం పోచమ్మ దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద ప్యారారం సునీత నర్సింలు, బుగుడాల లక్ష్మి భాగయ్య దంపతులు అన్నదాన ప్రసాద వితరణ చేసి భక్తులకు వడ్డించారు. వారు మాట్లాడుతు గణేష్ నవరాత్రులు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని పర్యావరణ గణపతులను పూజించి ప్రకృతిని కాపాడాలని సూచించారు. కార్యక్రమంలో గణేష్ కమిటీ సభ్యులు, భజనమండలి సభ్యులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-కుల్కచర్ల
మండల కేంద్రంలోని పీవీఆర్ ఫంక్షన్ హాల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2006-2007 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. సరిగ్గా 17 ఏండ్ల తరువాత విద్యార్థులంతా ఒకే చోట చేరి ఆత్మీయ పల కరింపులు, ఆలింగనాల నడుమ నాటి మధుర స్మృతులను, జ్ఞాపకాలను పంచుకున్నారు. గురువులను శాలువాలు పూలదండలతో ఘనంగా సత్కరించి వారి ఆశీస్సులు తీసు కున్నారు. వారు మాట్లాడుతూ... విద్యార్థి దశలో చేసిన చిలిపి చేష్టలు మరు వలేనివన్నారు. అనంతరం బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఆనాటి పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేష్ రెడ్డి, లక్ష్మణ్, రవీందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ఆంజనేయులు, సాయిలు, విద్యార్థులు, సురేష్ రెడ్డి, యాదయ్య, లక్ష్మణ్, పాండు, నరేష్, రాజశేఖర్, తిరుపతి, విశ్వేంద్ర చారి, శివరాములు, కేశవులు, నవీన్, రమేష్, బీరప్ప, రంగా రాములు, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయ గణపతి లడ్డు రూ.3,16,116లకు కైవసం

- శ్లోక చిట్ ఫండ్స్ ప్రొప్రెయిటర్స్ రాముపటేల్ మాధవి స్వాదీనం



నవతెలంగాణ-శేరిలింగంపల్లి
శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కొండాపూర్ డివిజన్ శ్రీరామ్‌నగర్ కాలనీ ఏ బ్లాక్ శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయం హరిహరదేవి క్షేత్రంలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జరిగిన గణపతి లడ్డు వేలం పాటలో శ్లోక చిట్ ఫండ్స్ ప్రొప్రెయిటర్స్ మెడిశెట్టి మాదవి రాముపటేల్ దంపతులు రూ.3,16,116లకు లడ్డు ఆన్‌లైన్ వేలం పాట ద్వారా దక్కించుకున్నారు. ప్రజలందరూ వినాయకుడి ఆశీస్సులతో సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. ఈ లడ్డు దక్కించుకొని దేవాలయ అభివృద్ధికి సహకరించినందుకు వారికి కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

'కేశపల్లి రాములు మాదిగ సేవలు మరువలేనివి'

నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్



ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం మందకృష్ణమాదిగ సారథ్యంలో జరుగుతున్న దండోరా ఉద్యమంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా వికారాబాద్ ప్రాంతంలో దండోర ఉద్యమానికి వెన్నుదన్నుగా నిలిచి ఉద్యమ కార్యచనలో క్రియాశీలక పాత్ర పోషించి మాదిగ దండోరకు ఎనలేని సేవలందించిన కేశపల్లి రాములన్న మరణించడం మాదిగ జాతికి తీరని లోటనీ ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు. సోమవారం కేశపల్లి రాములు భౌతికకాయానికి ఎమ్మార్పీఎస్ నాయకులు నివా ళులర్పించారు అనంతరం బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేసి కుటుంబానికి దండోరా ఉద్యమం అండగా నిలుస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు పి.ఆనంద్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున్ మాదిగ, సీనియర్ నాయకులు మద్దిలేటి మాదిగ, మహేందర్ మాదిగ, శంకర్ మాదిగ, మెట్ల ఆశన్న మాదిగ, జాన్ మాదిగ, చేవెళ్ల ఎమ్మార్పీఎస్ నాయకులు కిష్టయ్య శంకరప్ప మాదిగ స్వామిదాస్ మాదిగ ప్రకాష్ మాదిగ, సుభాష్, మాదిగ ఉద్యోగుల సమాఖ్య నాయకులు రాములు జంగయ్య సుభాష్ మాదిగ, మహిళా నాయకురాలు అన్నపూర్ణ, సీనియర్ నాయకులు బాబురావు మాదిగ సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆర్.మహిపాల్ మాదిగ రవికుమార్, మాదిగ సీనియర్ దళిత నాయకులు సిరిపురం సీఎం నర్సింలను బంటురం ఎంఆర్పీఎస్ నాయకులు భరత్ బాబురావు శ్రీను నాయక్ పాల్గొన్నారు.

పేరుకు పోయిన పెండింగ్ బిల్లులు

- ఇప్పటిదాకా రూపాయి ఇవ్వని కాంగ్రెస్ సర్కార్
- ఇబ్బందుల్లో మాజీ సర్పంచ్‌లు
- సంవత్సర కాలం నుండి వడ్డీలు కట్టలేక ఉన్నాం
- ఏడాది గడుస్తున్నా పట్టించుకోని సర్కార్





నవతెలంగాణ-కందుకూరు
కాంగ్రెస్ సర్కార్ అధికారంలోనికి వచ్చినప్పటినుండి ఇప్పటిదాకా రూపాయి కూడా ఇవ్వలేదని మాజీ సర్పంచ్‌లు, మినీ కాంట్రాక్టర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్పెషల్ అధికారుల పాలనలో పట్టించుకునే నాథుడే లేరన్నారు. సర్పంచ్‌లుగా ఉన్న సమయంలో గ్రామ అభివృద్ధి కోసం పంచాయతీ భవనాలు, బీసీ కమ్యూనిటీ హాల్, ఎస్సీ కమ్యూనిటీ హాల్స్, సీసీరోడ్లు, ప్రహరీలు, అండర్ గ్రౌండ్ నిర్మాణాల కోసం ఇతరుల వద్ద వడ్డీలకు రూపాయలు తెచ్చి అభివృద్ధి చేస్తే,



నేటికి అభివృద్ధి పనులకు బిల్లులు ఇవ్వ లేనందునా కష్టాల సుడిగుండంలో సర్పంచ్‌లు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పెండింగ్ బిల్లులు ఇవ్వండి



ఏప్రిల్‌తో ఆర్థిక సంవత్సరం ముగియ డంతో ఉన్న నిధులు అన్ని వెనక్కి వెళ్లాయి. మా బిల్లులు మాకు ఇస్తే బాగుంటుంది. స్పెషల్ అధికారుల పాలనలో పట్టించుకునే నాథుడే కరువయ్యారు. మిత్తిలకు అప్పులు చేసి, గ్రామపంచాయతీ పరిధిలో అభివృద్ధి పనులు చేస్తే నేటికి ఏడాది గడుస్తున్నా చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు ఇవ్వకపోవడం వలన తెచ్చిన డబ్బులకు వడ్డీలు కట్టలేక కొట్టుమిట్టాడుతున్నాం. అప్పుల పాలు అవుతున్నాం. మా పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి.

\- సామనేటి బాలకృష్ణ, మాజీ సర్పంచ్, చిప్పలపల్లి గ్రామపంచాయతీ

అప్పుల పాలు అవుతున్నాం



చిప్పలపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో వివిధ రకాల అభివృద్ధి పనుల కోసం రూ.40 లక్షలు ఖర్చు చేశాం. ఇప్పటివరకు రూపాయి కూడా ఇవ్వలేదు. ఎస్సీ కమిటీ హాల్ నిర్మాణం కోసం రూ.10 లక్షలు, సీసీరోడ్ల నిర్మాణం కోసం రూ.21 లక్షలు, 'మన ఊరు మనబడి నిర్మాణం కోసం రూ.4 లక్షలు, వడ్డీలకు రూపాయలు తెచ్చి అభివృద్ధి చేస్తే నేటికి ఏడాదయ్యింది. బిల్లులో చెల్లించలేదు. అప్పుల పాలు అవుతున్నాం. బిల్లులు ఎప్పుడొస్తుందో తెలియదు. ఇప్పటికైనా కాంగ్రెస్ సర్కారు స్పందించి మా పెండింగ్ బిల్లులు వెంటనే విడు దల చేయాలి.

\- సురమోని లలిత కుమార్, మాజీ ఎంపీటీసీ

బైక్‌ను ఢీ కొట్టిన ఊరపంది





- బైక్ అదుపుతప్పి యువకుడు మృతి

నవతెలంగాణ-కందుకూరు
ఊర పంది బైకుకు అడ్డు రావడంతో బైకు అదుపుతప్పి యువకుడు బైక్ పై నుండి రోడ్డుపై పడడంతో యువకుడు మృతి చెందిన ఘటన కందుకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. కందుకూరు సీఐ సీతారాం తెలిపిన వివరాల ప్రకారం.. రంగారెడ్డి జిల్లా, కొత్తూరు మండలం కజీగూడ తండాకు చెందిన విస్లావత్ సునీల్ (28) ప్రయివేట్ జాబ్, సోమవారం కందుకూరు మండలం బేగరి కంచె గ్రామం నుండి రివోల్టర్ బైకు పై కజిగూడ తండాకు వెళుతున్నాడు. కందుకూరు గ్రామం కందుకూరు మండల కేంద్రం నుండి వస్తుండగా రోడ్డు మధ్యకు రాగానే అకస్మాత్తుగా ఊర పంది రోడ్డు పైకి బైక్ అడ్డుగా వచ్చింది. దీంతో బైకు అదుపు తప్పి విస్లావత్ కింద పడిపోయాడు. విస్లావత్ తలకు తీవ్రంగా రక్త గాయాలు అయ్యాయి. దీంతో స్థానికులు 108 ఫోన్‌చేసి వాహనంలో శంషాబాద్‌లోని ఓ ప్రయివేట్ ఆస్పత్రికి తరలించారు. కానీ అప్పటికే ఆ యువకుడు మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారని సీఐ సీతారం పేర్కొన్నారు. కేసు నమోదు చేసుకొని ఎస్ఐ సైదులు ఆధ్వర్యంలో దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సీతారం తెలిపారు.

గణనాథుడి పూజల్లో స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్





నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్
వికారాబాద్ పురపాలక సంఘం పరిధిలోని పలు కాలనీలో జరిగిన వినాయకుడు పూజలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పాల్గొన్నారు. చౌదరికాలనీ, రాజీవ్ గృహకల్ప, రామయ్యగూడ, శివరాంనగర్ కాలనీ, న్యూ గంజ్ హనుమాన్ దేవాలయం, న్యూ గంజ్ శివాలయం, అలంపల్లి అనంత పద్మనాభ దేవాలయం, కొత్తగూడ హనుమాన్ దేవాలయాల సమీపంలోని వినాయక మండపాలను స్పీకర్ సందర్శించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. మున్సిపల్ చైర్మెన్ మంజుల రమేశ్, పట్టణ అధ్యక్షులు అర్థ సుధాకర్ రెడ్డి, పట్టణ మహిళా అధ్యక్షురాలు పల్లవి శివానందం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపై గుంతకు మరమ్మతులు పూర్తి చేయాలి



- ఎమ్మెల్యే గాంధీ

నవతెలంగాణ-చందానగర్
రోడ్డుపై గుంతకు మరమ్మతులు త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. చందానగర్ డివిజన్ పరిధిలోని శాంతినగర్ కాలనీలో రోడ్డు కుంగి అకస్మాత్తుగా భారీ గుంత ఏర్పడింది. విషయం తెలుసుకున్న కార్పొరేటర్లు మంజుల రఘునాథ్ రెడ్డి, ఉప్పలపాటి శ్రీకాంత్ జలమండలి అధికారులతో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పరిశీలించి గుంతను పూడ్చేసి మరమ్మతు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఓపెన్ నాలలోని నీరు డ్రయినేజీ మ్యాన్ హెూల్‌లోకి చేరడంతో 5 మీటర్ల పొడవు, 2 మీటర్ల లోతులో రోడ్డు కుంగిపోవడంతో భారీ గుంత ఏర్పడిందని తెలిపారు. వాహనాదారులకు పాదచారులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. గుంత చుట్టూ రక్షణ చర్యలు చేపట్టాలని, బారికేడ్లు ఏర్పటు చేసి త్వరితగతిన పనులు పూర్తి చేయాలన్నారు. ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. సంబంధిత అన్ని ప్రభుత్వ శాఖల యంత్రాంగం సమన్వయంతో పని చేయాలని తక్షణ రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో జలమండలి అధికారులు జీఎం బ్రిజేష్ కుమార్, డీజీఎం వెంకటేశ్వర్లు, మేనేజర్ బిక్కు లాల్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, కృష్ణరావు, భవాని, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

కందుకూరు మండలంలో గణేష్ నిమజ్జనాలు





నవతెలంగాణ-కందుకూరు
మండలంలో వివిధ గ్రామాల్లో లడ్డూల వేలం పాటలు. గణేష్ ఊరేగింపులు, ఆటపాటలతో నృత్యాలతో భజనలతో ఊట్లు కొట్టి గణేష్ నిమజ్జనాలు చేశారు. మండలం కొత్తూరు గ్రామంలో ప్రగతి యువజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన లడ్డు వేలం పాటలో మీగడ సుదర్శన్ రూ.66 వేలు, శివాజీ కాలనీ బొక్క నారాయణరెడ్డి రూ.29 వేలు, గోల్డ్ పేస్ కాలనీ పొగిడి పాల యాదగిరి రూ.26 వేలకు లడ్డును తగ్గించుకున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పల్లె వసంత కృష్ణగౌడ్, నాయకులు కర్నాటి బాబు గౌడ్, మండల కృష్ణ, తోకల నరసింహ గౌడ్, సుదర్శన్, పెంటయ్య చారి, దయ్యాల శ్రీకాంత్, ప్రగతి యువజన సంఘం అధ్యక్షులు కర్నాటి రాజేష్, శ్రవణ్ కుమార్, బొక్క శేఖర్ రెడ్డి, దయ్యాల రాజు, అంబటి దేవేందర్,కర్నాటి సుధాకర్, జ్ఞానేశ్వర్, పాల్గొన్నారు.

కందుకూరు మండల కేంద్రంలో
మండల కేంద్రంలో నవతరం యూత్ ఆధ్వర్యంలో ఉట్లు కొట్టి, భాజా భజంత్రీలతో, ఆటపాటలతో గణేష్ మండపాల వద్ద ఉత్సవాలు నిర్వహించుకున్నారు. గణేష్ లడ్డూ కోసం 1600 మంది రూ.200ల టోకెన్ తీసుకొని లడ్డు సవాలు పాల్గొనగా కందుకూరు మండలం బెగరి కంచెకు చెందిన ఢిల్లీ కృష్ణ రూ.200 టోకెన్ కే లడ్డు దక్కించుకున్నారు. కార్యక్రమంలో నవతరం యూత్ అధ్యక్షులు, కార్యదర్శులు, సభ్యులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నాసనపల్లి రోడ్డు చినుకు పడితే చిత్తడే..





నవతెలంగాణ-వికారాబాద్



వికారాబాద్ మండలం మదనపల్లి విలేజ్ మీదుగా వెళ్లే మోత్కుపల్లి నాసన్పల్లి మీదుగా వెళ్లే ప్రధాన రోడ్డు పలుచోట్ల ఛిద్రమైంది. ఆ రోడ్డంతా కాలువాలా తలపిస్తుంది. రోడ్డుపైన గుంతలు ఏర్పడడంతో రాకపోకలు సా గించేందుకు వాహనదారులు చాలా అవస్థలు పడుతున్నారు. బీఆర్ఎస్ నాయకులు మల్లేష్ యాదవ్ మాట్లా డుతూ..రోడ్డంతా రాళ్లు లేచి అంచులు అధ్వానంగా తయారయ్యాయని తెలిపారు. దీంతో ద్విచక్ర వాహనదారులు జారిపడి గాయాల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మదనపల్లి, నాగ్సాన్పల్లి, మోత్కుపల్లి, గ్రా మాల ప్రజలు ఈ రోడ్డుపై రోజు అధిక సంఖ్యలో రాకపోకలు సాగిస్తుంటారని దీంతో రోజూ ఏదో ఒక ప్రమాదం జరుగుంతుందన్నారు. ప్రజలు ఈ రోడ్డుగుండా వెళ్లాలంటేనే భయాందోళలనకు గురువుతున్నారని తెలిపారు. అధికారులు వెంటనే స్పందించి కొత్త రోడ్డు వే యాలన్నారు. అప్పటి వరకైనా ఈ రోడ్డును మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లో నిమజ్జనం ప్రశాంతం





నవతెలంగాణ-రాజేంద్రనగర్
నవరాత్రులు పూజలందుకున్న వినాయకుని నిమజ్జనం మైలార్‌దేవ్ పల్లి డివిజన్‌లో ప్రశాంతంగా కొనసాగుతుంది. డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలోని భారీ వినాయకులను పల్లె చెరువు వద్ద అర్ధరాత్రి వరకు నిమజ్జనం కొనసాగింది. కాలనీలో నుంచి భారీ ఊరేగింపుగా డప్పు వాయిద్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో వినాయకుని ఊరేగింపు జరిగింది. నిమజ్జనం జరిగే పల్లె చెరువు వద్ద అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఎలాంటి ఇబ్బందులు కాకుండా పోలీసులు అన్ని ఏర్పాట్లు చేయడంతో నిమజ్జనం ప్రశాంతంగా కొనసాగుతుంది. పల్లె చెరువు వద్ద భారీ లైటింగ్సు ఏర్పాటు చేశారు అదేవిధంగా కరెంటు సమస్య తలెత్తకుండా జనరేటర్ కూడా అధికారులు అందుబాటులో ఉంచారు. రాజేంద్రనగర్ డీఈ రత్నాకర్ దగ్గరుండి విద్యుత్ ఏర్పాట్లను చేయించారు. అదేవిధంగా జలమండలి అధికారులు కాటేదాన్, దుర్గా నగర్, మైలార్దేపల్లిపల్లి చెరువు వద్ద నిమజ్జనం చూడడానికి వచ్చే భక్తుల కోసం తాగునీటి సౌకర్యాన్ని కల్పించారు.

వేలంపాటలో లక్షలు పలికిన లడ్డు



మైలర్ దేవ్ పల్లి డివిజన్ లక్ష్మి గుడ గ్రామంలో ఆంజనేయ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుడిని నిమజ్జనానికి ముందు నిర్వహించిన లడ్డు వేలం పాటలో రూ.3లక్షల 5 వేలకు లడ్డూను లక్ష్మిగుడ రజక సంఘం సభ్యులు, ముత్యాల పందిరి వేణు, ముత్యాల పందిరి మల్లేష్, ము త్యాల పందిరి విష్ణు, ముత్యాల పందిరి రాఘవేందర్,ముత్యాల పందిరి నాని కైవసం చేసుకున్నారు. ప్రగతి కాలనీ గణేష్ మండపం వద్ద జరి గిన లడ్డూ వేలం పాటలో అదేకాలనీకి చెందిన కమల్ కిషోర్ రూ.2 లక్షల 26 వేలకు లడ్డూను వేలంలో దక్కిం చుకున్నాడు. కాటేదాన్ బంగారు మైసమ్మ దేవాలయంలో ఏర్పాటు చేసిన వినాయకుని వద్ద లడ్డూను పద్మశాలి పురం ప్రాంతానికి చెందిన జయప్రకాష్ రూ.2 లక్షల 20 వేలకు తీసుకున్నారు.

శివపాండురంగా ఆంజనేయుడి ఆలయంలో గణపతి పూజలు

నవతెలంగాణ-దోమ
అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మిన్న అని శివాలయ గణేష్ నిర్వాహక కమిటీ నిర్వాహకులు అన్నారు. సోమవారం దోమ మండల కేంద్రంలో శివ పాండురంగా ఆంజనేయ స్వామి దేవాలయంలో నెలకొల్పిన వినాయక మండపంలో అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. విఈ సందర్భంగా ఏడాదికోసారి గణేష్ 11 రోజుల పేరిట గ్రామాల్లో ఆధ్యాత్మిక చింతనతో చేపట్టిన కార్యక్రమాలు అద్భుతం అని అన్నారు. ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు కూడా బాగా పండుతాయని, ఆ గణనాథుడి ఆశీస్సులు ప్రజలు రైతులు మహిళలపై చిన్నారులపై ఉంటాయని అన్నారు. గ్రామాలు పచ్చగా సస్య



శ్యామలంగా ఉండాలని ఆ గణనాథుని కోరుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో గణేష్ కమిటీ నిర్వాహకులు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
రంగారెడ్డి - వికారాబాద్
మంగళవారం | సెప్టెంబర్ 17 2024 | www.navatelangana.com

వ్యాపారస్తులు రహదారులను ఆక్రమించొద్దు

చేవెళ్ల ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశం



నవతెలంగాణ-షాబాద్

వ్యాపారస్తులు రహదారులు ఆక్రమించి రాకపోకలకు ఇబ్బందులకు కలిగించొద్దని చేవెళ్ల ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశం అన్నారు. సోమవారం నాగర్‌గూడ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంపై ఆరా తీశారు. రహదారి యూటర్న్ వద్ద యజమానులు రోడ్డును ఆక్రమంచడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. వెంటనే రోడ్డును ఆక్రమించిన షాపులను తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారులను వ్యాపారం ఆక్రమించడం చట్ట విరుద్ధమన్నారు. రోడ్డు నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు.

గ్రామాభివృద్ధికి కృషి

మాజీ ఉపసర్పంచ్ సామప్రతాప్‌రెడ్డి



నవతెలంగాణ-షాబాద్

గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నట్టు ముద్దెంగూడ మాజీ ఉప సర్పంచ్ సామ ప్రతాప్‌రెడ్డి అన్నారు. సోమవారం ముద్దెంగూడ అనుబంధ గ్రామమైన ఏర్రోనిగూడ గ్రామానికి వెళ్ళే రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలను జేసీబీతో తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామన్నారు.



టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడికి పితృవియోగం

- కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, జర్నలిస్టులు

నవతెలంగాణ-షాద్‌నగర్

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు మిద్దెల సత్య నారాయణ గౌడ్ తండ్రి అంజిలయ్యగౌడ్ అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, చౌదరిగుడా మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాజు, పార్టీ కొందుర్గు మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి, పురుషోత్తంరెడ్డి, సత్యనారాయణరెడ్డి, యాదగిరిగౌడ్, చంద్రశేఖర్, మాజీ ఎంపీపీ ఆంజనేయులు, మాజీ సర్పంచ్ శివకుమార్ తదితరులు అంజలయ్య మృతదేహంపై పూలమాలలు వేసి, నివాళ్లలర్పించారు. అలాగే టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సైదులు, షాద్ నగర్ డివిజన్ అధ్యక్షులు మల్లేష్, కార్యదర్శి నరేష్, నర్సింహారెడ్డి, బూర్గుల ఫణీంద్ర, మహేశ్వరం నవతెలంగాణ విలేకరి శేఖర్, అంజిలయ్య కలిసి మృతదేహంపై పూలమాలలు వేసి, నివాళ్లలర్పించారు.

ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వైద్య, ఆరోగ్య శిబిరం ఏర్పాటు



నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలోని లింగరావుపల్లి గ్రామంలోఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్, మాజీ జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ వైద్య, ఆరోగ్య శిబిరం సోమవారం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో డాక్టర్ అఖిల్, డాక్టర్ అనిల్ కామినేని ఆస్పత్రి ఆధ్వర్యంలో 189 మందికి వైద్య పరీక్షలు చేసి, మందులు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, వెంకటరెడ్డి, మాజీ మండల కో-ఆప్షన్ ఇమ్రాన్, ఉప సర్పంచ్ మణికంఠ, జెలెందర్‌రెడ్డి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు యాదయ్య, ఎలమంద రెడ్డి, అరవింద్, జగతయ్య గుప్తా, యాదయ్య, శేఖర్‌గౌడ్, శేఖర్, యాదిరెడ్డి, జైపాల్‌రెడ్డి, తిరుపతిగౌడ్, ప్రమోద్, యాదయ్య, ఆశావర్కర్లు గ్రామ పెద్దలు నాయకులు పాల్గొన్నారు.

నీటిలో మునిగి వ్యక్తి మృతి



నవతెలం గాణ-షాబాద్

గణేష్ నిమజ్జనం చేసిన తరువాత చెరువులో ఈతకు వెళ్లి వ్యక్తి మృతి చెందిన ఘటన షాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ కాంతారెడ్డి తెలిపిన వివరాల మేరకు

మండల పరిధిలోని రుద్రారం గ్రామానికి చెందిన ఇబ్రహీం (32) ఆదివారం గ్రామస్తులతో కలిసి గణేష్ నిమజ్జనం కోసం చందనవెల్లి రుద్రారం గ్రామాల మధ్యలో ఉన్న చెక్ డ్యాం వద్ద వెళ్లారు. గణేష్ నిమజ్జనం చేసిన తరు వాత చెక్ డాంలో ఈత కొడుతుండగా నాచులో ఇరుక్కొని మృతి చెందాడు. సోమవారం ఉదయం చెక్ డ్యాంలో నీటిపై శవమై తేలాడు. స్థానికులు గమనించి పోలీసులకు విషయం తెలియజేడంతో వారు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని వెలికి తీసి, పోస్టుమార్టం నిమిత్తం చేవెళ్ల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అనంతరం కుటుంబ సభ్యులకు మృతదేహాన్ని అప్పగించారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

ఘనంగా మహమ్మద్ ప్రవక్త జయంతి

- ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ



నవతెలంగాణ-కొడంగల్

కొడంగల్ పట్టణ కేంద్రంలో మహమ్మద్ ప్రవక్త జయంతి సంద ర్భంగా షేకుల్ ఇస్లాం ట్రస్ట్ చైర్మెన్ ఆఫీస్ కరీం, అష్రఫీ, మాజీ ఉప సర్పంచ్ ఎస్ఎం గౌసన్ ఆధ్వర్యంలో మిలాద్-ఉన్-నబీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొడంగల్ ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు డాక్టర్ పూజా పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ కో-ఆప్షన్ సభ్యులు మునీర్, కొడంగల్ పట్టణ అధ్యక్షులు నహీం, సయ్యద్ హామీద్, సయ్యద్ ఇసాక్ పాషా, షేక్ అహ్మద్, సాబీర్, వహీద్, హైమద్‌ఖాన్, హకీం,రహీం, మహబూబ్, జాంగిర్, రహిమత్ పాల్గొన్నారు.

గణనాథుని పూజలో డోకుర్ ప్రభాకర్ రెడ్డి



నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలోని భవాని మాత ఆలయంలో, 1,3 వార్డు లోని ప్రతిష్టించిన గణ నాథులకు సోమవారం ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుల ఆహ్వానం మేరకు కాంగ్రెస్ మండల అధ్యక్షులు డోకుర్ ప్రభాకర్‌రెడ్డి పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలోని అర్చకులు జి శ్రీనివాసమూర్తి, గ్రామస్తులు మాజీ ఎంపీటీసీ అంబాజీ, మాజీ సర్పంచ్ పయ్యావుల రమేష్ యాదవ్, మాజీ ఉపసర్పంచ్ ఎంఏ అజీజ్, వెంకటరెడ్డి, తిరుపతి రెడ్డి, నర్సింలు, అశోక్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బాస్, మారుతి పాల్గొన్నారు.

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో

వర్గ పోరాటాలకు సిద్ధం కావాలి

- సాయుధ రైతాంగ పోరాటం గురించి మాట్లాడే హక్కు బీజేపీకి లేదు
- సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు



నవతెలంగాణ-షాద్‌నగర్

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో వర్గ పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు అన్నారు. సోమవారం షాద్‌నగర్ పట్టణంలో నిర్వహించిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట 76వ వార్షికోత్సవ సభలో ఆయన పాల్గొన్ని మాట్లాడుతూ ఆనాడు గడీల పాలన నుంచి నిజాం దేశ్ ముఖ్‌ల నుంచి తెలంగాణ ప్రజలకు విముక్తి కలిగించిన పోరాటం నేటికీ ప్రపంచ పోరాటాలకు అది స్ఫూర్తిదాయకమన్నారు. నిజాంలు, ముస్లింలు, హిందు పోరాట చరిత్రను వక్రీకరించి, బీజేపీ విమోచన దినం అని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. తెలంగాణ రైతాంగ పోరాటంలో పాల్గొన్ని, ప్రాణాలను అర్పించింది కమ్యూనిష్టులేనని తెలిపారు.ఆ పోరాటంలో పాల్గొనని బీజేపీ వారు చరిత్రను మార్చే పనిలో ఉన్నారని దుయ్యబట్టారు. తెలంగాణ సాయుధ రైతంగ పోరాట స్ఫూర్తితో జిల్లాలో భవిష్యత్తులో వర్గ పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సభ్యులు ఎం.శ్రీను, సీపీఐ మండల కార్యదర్శులు ఎండి షకీల్, గడ్డం జంగయ్య, చంద్రబాబు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పవన్, నాయకులు శివ, విజయ్, ఆకాష్, సాయి, అజ్మత్‌అలీ, డి.ఎల్లయ్య, మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

సర్వ మానవాళి శ్రేయసే అల్లా ధ్యేయం

- ఆమనగల్, కడ్తాల్ మండల కేంద్రాలతో పాటు ఆయా గ్రామాల్లో ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు



నవతెలంగాణ-ఆమనగల్

మానవులంతా ఒకటేనని తారతమ్య భేదం లేకుండా శాంతి, సహజీవనం, దానం, దైవభీతితో మెలగాలని మహమ్మద్ ప్రవక్త బోధించారని, ప్రతి ఒక్కరూ ఆ దిశలో పయనించాలని మత గురువు అబ్దుల్ వాహెద్ మౌలానా కోరారు. ఆదివారం రాత్రి మహమ్మద్ ప్రవక్త జయంతి సందర్భంగా ఆమనగల్, కడ్తాల్ మండల కేంద్రాలతో పాటు ఆయా గ్రామాల్లో మిలాదున్నబి పండుగను ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమనగల్ పట్టణంలో ఉన్న జామియా మజీద్, మహమ్మదీయా మజీద్, హమ్దె హిలాల్ మస్జిద్లను విద్యుత్ దీపాలతో అలంకరించి ప్రత్యేక ప్రార్ధనలు, దువాలు నిర్వహించి జాగరణ చేశారు. మత గురువు వహేద్ మౌలానా మాట్లాడుతూ సమాజంలో శాంతి నెలకొల్పేందుకు సర్వమానవాళి శ్రేయస్సు కోసం అల్లా ఆఖరి ప్రవక్తగా జన్మించారని అందుకు అంతిమ దైవ గ్రంథమైన ఖురాన్‌లో తెలిపారని ఆయన చెప్పుకొచ్చారు. మహమ్మద్ ప్రవక్త, సూక్తులను బయాన్ ద్వారా ముస్లిం సోదరులకు వివరించారు. మహమ్మద్ ప్రవక్త చూపిన బాటలో ప్రతీ ఒక్క ముస్లిం నడిచినప్పుడే జీవితం సార్థకం అవుతుందన్నారు. శాంతికి చిహ్నమైన మహమ్మద్ ప్రవక్త జయంతి రోజున ప్రతి ఏటా మిలాద్ ఉన్ నబీ పండుగను జరుపుకుంటారని మత గురువు వాహెద్ మౌలానా తెలిపారు. అనంతరం ఆయా మజీద్‌లలో ప్రత్యేక దువా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా మజీద్ అధ్యక్షులు, మైనార్టీ నాయకులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

ఉడిమేశ్వరంలో లడ్డూ వేలం

- రూ.81 వేలకు దక్కించుకున్న చెప్పల సాయిలు



నవతెలంగాణ-కొడంగల్

కొడంగల్ మండలం ఉడిమేశ్వరం గ్రామంలోని వినాయక ఉత్సవ విగ్రహం సమీపంలో వినాయక నిర్వహకులు ఆదివారం రాత్రి వినాయక లడ్డూ వేలం నిర్వహించారు. ఈ వేలంలో కుమ్మరి జనార్దన్, సయ్యద్ పాషా, గంగ పోల్ల మోహన్ రెడ్డిల ఆధ్వర్యంలో ఉడిమేశ్వరం గ్రామానికి చెందిన సి.సాయిలు రూ.81 వేలకు వినాయక లడ్డూ కైవసం చేసుకున్నారు. ఈ లడ్డూ వేలం హైలెట్‌గా నిలిచింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



రూ.2లక్షల 36 వేలకు లడ్డూ దక్కించుకున్న ముంగి జంగారెడ్డి

నవతెలంగాణ-శంకర్‌పల్లి

ఓషన్ పార్కులోని నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన వినాయకుల లడ్డును వేలం వేయగా ముంగి జంగారెడ్డి రూ.2 లక్షల 36 వేలకు దక్కించుకున్నాడు.



శంకర్‌పల్లిలో..

శంకర్‌పల్లి మండలంలోని ఇంద్రారెడ్డి నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయకుని పూజలో సోమవారం మాజీ ఎంపీటీసీ కురుమ వెంకటేష్, మాజీ వార్డు సభ్యులు వై ప్రవీణ్ కుమార్ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

మక్తగూడాలో లడ్డూ వేలం..

- రూ.లక్షా 60వేలకు దక్కించుకున్న వడ్డే రాజు



నవతెలంగాణ-కొత్తూరు

మండలంలోని మక్తగూడ గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయక లడ్డూ వేలం పాటలో భారీ ధర పలికింది. పోటాపోటీగా సాగిన వేలం పాటలో గ్రామానికి చెందిన వడ్డే రాజు లక్ష అరవై వేల రూపాయలకు దక్కించుకున్నారు. అనంతరం అతన్ని నిర్వాహకులు ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వేలంపాటలో లడ్డూ భారీ ధర పలికినప్పటికీ దక్కించుకున్నందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఓబీసీ చైర్మెన్ వడ్డే శేఖర్, ప్రవీణ్‌గౌడ్, సుధాకర్ గౌడ్, డి.బాబు, డి.మల్లేష్, వి. మల్లేష్, మహేందర్, సాయి నాగేష్, లక్కీగౌడ్, అశోక్, వెంకటేష్, లింగంగౌడ్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

మిలాద్ ఉన్ నబీ జయంతి వేడుకలు



నవతెలంగాణ-కొడంగల్

కొడంగల్ పట్టణంలోని మిలాద్ ఉన్ నబీ జయంతి వేడుకలు ముస్లింలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు మాట్లాడుతూ సహనం, సౌశీల్యం, దయాగుణంతో సమాజానికి ఆదర్శంగా నిలవాలన్నది మిలాద్-ఉన్-నబి ముఖ్య ఉద్దేశం అన్నారు. కొడంగల్ పట్టణం లో పలు వీధుల గుండా తిరుగుతూ మిలాద్ జులూస్ స్థానిక అంబేద్కర్ చౌరస్తా వరకు ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ముద్దప్ప దేశ్ముఖ్ పాల్గొని, ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎంపీపీ ముద్దప్ప దేశ్ముఖ్‌ను ముస్లిం సోదరులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం మాజీ ఎంపీపీ ముద్దప్ప దేశ్ముఖ్ మాట్లాడుతూ ఇస్లాం పవిత్రతను మహమ్మద్ ప్రవక్త ప్రపంచానికి చాటి చెప్పారని అన్నారు. శాంతి, సోదర భావమే ప్రవక్త సందేశమన్నారు. ఇక్కడ హిందూ ముస్లింల మధ్య మంచి వాతావరణం ఉంటుందని తెలిపారు.

కలాల్‌వాడి గణనాథుడి సన్నిధిలో అన్నదానం



నవతెలంగాణ-కొడంగల్

కొడంగల్ మున్సిపల్‌లోని కలాల్‌వాడి మండపంలో సోమవారం నిర్వహించిన ప్రత్యేక పూజల్లో మాజీ ఎంపీపీ ముద్దప్ప దేశ్ముఖ్, పీఎస్ సీఎస్ చైర్మెన్ కటకం శివకుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు నందారం ప్రశాంత్ పాల్గొన్నారు. మండపం వద్దకు చేరుకున్న గణేష్ విగ్రహ కమిటీ ప్రతినిధులు ఘనస్వాగతం పలికి, శాలువాలతో సన్మానించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులమతాలకతీతంగా సోదర భావంతో వినాయక ఉత్సవాలు నిర్వహించుకోవడం భిన్నత్వంలో ఏకత్వానికి నిదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు మురారి వశిష్ట, శ్రీనివాస్ గౌడ్, శివరాజ్‌పాటిల్, దామోదర్ రెడ్డి, గంట రాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



తాగునీటి కోసం ఆర్థిక సాయం

నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలోని సోమవారం పెద్దూర్‌తండా గ్రామ పంచాయతీలో తాగునీటి సమస్య పరిష్కరించాలని తండా ప్రజల కోరారు. దీంతో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్, తలకొండపల్లి మాజీ జడ్పీటీసీ, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ స్పందించి ,తన నిధుల నుంచి తాగునీటి కోసం బోరు వేయించేందుకు రూ.2 లక్షలు మంజూరు చేయించారు. దీంతో గ్రామ ప్రజలు ఉప్పల వెంకటేష్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మూడవత్ సక్రికిషన్‌నాయక్, పెద్దూర్ మాజీ ఎంపీటీసీ మూడవత్ రఘునాయక్, శ్రీను, రవి, గ్రామనాయకులు, మోత్యి, కిషన్, జాను, బాలు, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.



గొర్లమందపై కుక్కల దాడి

- 30 గొర్రెలు మృత్యువాత
- రూ.3లక్షలకు పైగా ఆస్తినష్టం
- ఆందోళనలో బాధితుడు
- ప్రభుత్వమే ఆదుకోవాలని కోరుతున్న బాధిత కుటుంబం



నవతెలంగాణ-కొందుర్గు

గొర్లమండపై కుక్కలు దాడి చేయడంతో సుమారుగా 30 గొర్రెలు మృత్యువాత పడ్డాయి. ఈ ఘటన కొందుర్గు మండలంలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కొందుర్గు మండలానికి చెందిన తండ్రి ఎల్లంపల్లి శ్రీశైలం, బాలయ్యకు చెందిన గొర్లను ప్రతి రోజూ మేతకు తీసుకెళ్లి సాయంత్రానికి తమ పొలం వద్ద ఉన్న దొడ్లోనే తోలేవాడు. రోజు మాదిరిగానే గొర్లను మేపి, దొడ్లో కొట్టినాడు. అదే రాత్రి 10:30 నుంచి 11:00 గంటల సమయంలో ఆ ప్రాంతంలో ఉన్న వీధికుక్కలు గొర్ల దొడ్లోకి చొరబడి మందలో విచ్చలవిడిగా దాడి చేయడంతో 25 గొర్లు గాయపడగా, ఐదు గొర్రెపిల్లలను కరుచుకుతిన్నాయి. గమనించిన బాధితుడు బోరున విలపించాడు. ఆరుగాలం కష్టపడి, తిండితిప్పలు మానేసి జీవాలను మేపుకుని పెంపుచేసుకునే వారు. ఈ కుక్కల దాడిలో జీవాలు గాయాలు పాలుకాగా, మరికొన్ని మృత్యువాత పడటంతో బాధితుడు శ్రీశైలం ఆందోళన చెందాడు. కొన్నేండ్లుగా కాపాడుకుంటున్న జీవాలు మృత్యువాత పడటంతో కుటుంబ సభ్యులు బోరున విలపిస్తున్నారు. దాదాపు 30 గొర్రెలు మృత్యువాత పడటంతో రూ.3 లక్షల ఆర్థిక నష్టం వాటిల్లినట్టు వెల్లడించారు. కుక్కల దాడిలో నష్టపోయిన బాధితుడు శ్రీశైలంకు ఉన్నత అధికారులు స్పందించి, ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం అందించాలని గ్రామస్తులు కోరారు.

అయితే కొందుర్గు గ్రామంలో గతేడాది నుంచి వీధి కుక్కల దాడిలో మూగజీవాలు మృత్యువాత పడుతున్న విషయం విధితమే. అదే విధంగా మహిళలను, పిల్లలను గాయపర్చిన సందర్బాలు కూడా అనేకం ఉన్నాయి. గ్రామంలో ఉన్న కుక్కలను తరలించేందుకు గ్రామ పంచాయతీ అధికారులు, మండల అధికారులు వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. అదే విధంగా మహిళలను, పిల్లలను గాయపరిచి ప్రాణనష్టం అయ్యే అవకాశాలు ఉందనీ గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, వీధికుక్కలను గ్రామం నుంచి తరలించాలని కొందుర్గు మండల ప్రజలు కోరుతున్నారు.



రూ.3 లక్షల 20,001వేలు పలికిన లడ్డు

వేలంలో దక్కించుకున్న పొట్ట రమేశ్, యాదయ్య, శివశంకర్

నవతెలంగాణ-చేవెళ్ల

చేవెళ్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కాలనీలోని పోచమ్మ గుడి ఆలయ సమీపంలో ప్రతిష్టించిన వినాయకుని లడ్డూ వేలం పాటలో 3 లక్షల 20 వేల ఒక్క రూపాయికి, పొట్ట రమేష్, కొజ్జెంకి యాదయ్య, గంగి శివశంకర్‌లు కైవసం చేసుకున్నారు.

గ్రామంలో నీటి శుద్ధి కేంద్ర పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-తలకొండపల్లి

తాగునీటి సమస్య పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని కాంగ్రెస్ మండల అధ్యక్షులు డోకూర్ ప్రభాకర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని పడకల్ గ్రామంలో తాగునీటి శుద్ధి కేంద్రం లేకపోవడంతో గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కాంగ్రెస్ గ్రామ నాయకులు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు డోకూర్ ప్రభాకర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన వెంటనే స్పందించి, గ్రామంలో తాగునీటి శుద్ధి కేంద్రం నిర్మాణానికి సోమవారం గ్రామస్తుల ఆధ్వర్యంలో ఆయన శంకుస్థాపన చేసినట్టు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జోగు రమేష్, వెంకటాపూర్ మాజీ సర్పంచ్ పయ్యావుల రమేష్‌యాదవ్, మాజీ ఉపసర్పంచ్ శ్రీశైలం యాదవ్, సంఘయపల్లి కాంగ్రెస్ నాయకులు ద్యాప తిరుపతిరెడ్డి, నరసింహ, రమేష్, పెద్దయ్య యాదవ్, తిరుపతయ్యగౌడ్, రామస్వామి, ఎండీ గౌస్ గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
రంగారెడ్డి
4
మంగళవారం | సెప్టెంబర్ 17 2024 | www.navatelangana.com



జహంగీర్ పీర్ దర్గాలో ఘనంగా మిలాద్ ఉన్ నబి

నవతెలంగాణ-కొత్తూరు

మహ్మద్ ప్రవక్త జయంతి పురస్కరించుకుని జాంగిర్ పీర్ దర్గాలో ముస్లిం సోదరులు మిలాద్ ఉన్ నబిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు భారీ ర్యాలీగా బయలుదేరి దర్గాను దర్శించుకుని దట్టిలను సమర్పించారు. మమ్మద్ ప్రవక్త సందేశాన్ని వివరించారు. అనంతరం ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

ప్రశాంతంగా గణనాథుల నిమజ్జనం



నవతెలంగాణ-ఆమనగల్

ఆమనగల్ కడ్తాల్ మండలాల్లో సోమవారం వినాయక నిమజ్జన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయా గణనాథుల మండపాల వద్ద కార్యక్రమ నిర్వాహకులు ప్రత్యేక పూజలు నిర్వహించి మండపం ఆవరణలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఉట్లు కొట్టే కార్యక్రమం, గణపతి లడ్డూలను వేలం నిర్వహించారు. సాంప్రదాయ దుస్తులతో యువతీ యువకులు ఉత్సాహంగా నిమజ్జన వేడుకల్లో పాల్గొని సమీపంలోని చెరువుల్లో వినాయకులను నిమజ్జనం చేశారు.



వినాయకుడి ఆశీస్సులు అందరిపై ఉండాలి

- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

నవతెలంగాణ-షాద్‌నగర్

వినాయకుడి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం షాద్ నగర్ పట్టణంలోని రతన్ కాలనీ శివసేనా యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని, మాట్లాడుతూ నవరాత్రులు ఎంతో భక్తిశ్రద్ధలతో కాలనీవాసులు ప్రతిఏటా గణపతి ప్రతిమను స్థాపించి ప్రత్యేక పూజలు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం కాలనీ వాసులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు మహమ్మద్ అలీఖాన్ బాబర్, కొంకల్ల చెన్నయ్య, వన్నాడ ప్రకాష్‌గౌడ్, బాలరాజ్ గౌడ్, కౌన్సిలర్ సర్వర్ పాషా, కింది బాయి మహేందర్, మహమ్మద్ ఆరిఫ్, శ్రీకాంత్, ప్రశాంత్, రాజు, శ్రీను పాల్గొన్నారు.

'దుద్యాలలోనే ఐటీఐ, ఇంటిగ్రేటెడ్ కళాశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మించాలి'



నవతెలంగాణ-కొడంగల్

దుద్యాల మండల కేంద్రంలోనే ఐటీఐ, ఇంటిగ్రేటెడ్ కళాశాలలతో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. సోమవారం దుద్యాల మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయం ఎదుట దుద్యాల గ్రామ ప్రజలు ధర్నా చేపట్టి, నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు నరేష్, బసిరెడ్డి, వెంకట్, బుస్స చంద్రయ్యలు మాట్లాడుతూ మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలను ఉండాలన్నారు. కానీ హకీంపేట్ గ్రామానికి ఎందుకు మంజూరు చేశారని ప్రశ్నించారు. హకీంపేటనే మండల కేంద్రంగా ప్రకటిస్తే సరిపోయేది కదా విమర్శించారు. మండల కేంద్రం ఒక దగ్గర మరో దగ్గర ప్రభుత్వ కార్యాలయాలు ఉండడం ఏమిటని నిత్యం ప్రజలు మండల కేంద్రానికి రాకపోకలు సాగుతాయనీ, కావున మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఐటీఐ, ఇంటిగ్రేటెడ్ కళాశాలలు ఏర్పాటు చేయాలని కోరారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి దుద్యాల మండల కేంద్రంలోనే ఉండే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



నవతెలంగాణ-షాబాద్

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు.ఈ ఘటన షాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సోమవారం చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ కాంతారెడ్డి తెలిపిన వివరాల మేరకు..మండల పరిధిలోని నాగర్‌గూడ గ్రామానికి చెందిన ఎర్రవల్లి లింగయ్య (65) నాగర్ గూడ చౌరస్తా వద్ద రోడ్డు దాటుతుండగా షాద్‌నగర్ వైపు నుంచి అతి వేగంగా వస్తున్న లారీ అతన్ని ఢీకొనడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. గమనించిన స్థానికులు నగరంలోని ఓ ప్రయివేట్ ఆస్పత్రికి తరలించగా, చికిత్స చేసి, అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు. ఈ మేరకు లారీ డ్రైవర్ గోవింద్‌పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.



ఘనంగా నిమజ్జనం

నవతెలంగాణ-చేవెళ్ల

చేవెళ్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కాలనీలోని పోచమ్మ గుడి సమీపంలో ప్రతిష్ఠించిన వినాయకుడు 9 రోజుల పాటు ఘనంగా పూజలు అందుకున్నారు. సోమవారం ఈ సందర్భంగా వినాయకుడికి గ్రామస్తులందరూ కలిసి ఘనంగా పూజలు చేశారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా వినాయకుడి లడ్డూ వేలం పాట నిర్వహించారు. ఈ వేలంలో పొట్ట రమేష్, కొజ్జెంకి యాదయ్య, గంగి శివశంకర్‌లు కలిసి రూ.3,25,001లకు లడ్డూను కైవసం చేసుకున్నారు. అనంతరం వినాయక నిమజ్జనం నిమిత్తం గ్రామస్తులు కలిసి ఊరేగింపుగా తీసుకెళ్లారు. అనంతరం అక్కడి నుంచి ఆటాపాటలతో వినాయకుని శోభయాత్ర ఘనంగా నిర్వహించి, నిమజ్జనం చేశారు.

ప్రజా హక్కుల పోరాట యోధుడు సీతారాం ఏచూరి





- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎన్ రాజు
- ఆమనగల్ లో సీఐటీయూ ఆధ్వర్యంలో కామ్రేడ్ సీతారాం ఏచూరి సంతాప సభ

నవతెలంగాణ-ఆమనగల్

కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రజా హక్కుల పోరాట యోధుడని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎన్ రాజు అన్నారు. సోమవారం ఆమనగల్ పట్టణంలో సీఐటీయూ ఆధ్వర్యంలో కామ్రేడ్ సీతారాం ఏచూరి సంతాప సభ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఆయన పాల్గొన్ని, స్థానిక నాయకులతో కలిసి ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళ్లులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి తన జీవితం తుది వరకు ప్రజల పక్షాన పోరాడిన పోరాట యోధుడని గుర్తు చేశారు. భావి తరాలకు కామ్రేడ్ సీతారాం ఏచూరి స్ఫూర్తి ప్రదాత అని కొనియాడారు. సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. అలాంటి మహోన్నత వ్యక్తి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. సీఐటీయూ ఆమనగల్ ఏరియా కన్వీనర్ జే.పెంటయ్య ఆధ్వర్యంలో జి.నరసింహ అధ్యక్షుని జరిగిన ఈ సమావేశంలో ఆమనగల్ కడ్తాల్ తలకొండపల్లి మాడ్గుల మండలాల సీఐటీయూ అధ్యక్ష కార్యదర్శులు, భవన నిర్మాణ కార్మికులు, గ్రామ పంచాయతీ కార్మికులు, మధ్యాహ్న భోజన కార్మికులు, హమాలి సంఘం సభ్యులు, నరసింహ, ముస్తఫా, పాండు, జంగయ్య, ఆశీర్వాదం, పద్మ, సఫియా, గోజీ, శ్రీశైలం, ఛత్రు తదితరులు పాల్గొన్నారు.

నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

- సీఎల్ శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-తలకొండపల్లి

వినాయక నిమజ్జనం ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సీఎల్ శ్రీనివాస్ యాదవ్ సూచించారు. సోమవారం మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలోని భవాని మాత ఆలయంలోని వినాయకుడి నిమజ్జన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పలు గణేష్ మండపాలను సందర్శించి గణేష్‌నికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలంతా సంతోషంతో కలిసి మెలిసి జరుపుకునే పండుగ వినాయక నవరాత్రులు అని అన్నారు. చివరి రోజు విష్ణువర్ధన్ యాదవ్ అన్న దానం చేపట్టారు. ఘనంగా నిమజ్జన కార్యక్రమం చేపట్టారు. స్థానిక సహదేవ సముద్రం చెరువులు నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు శ్రీనివాస్ మూర్తి, అంబాజీ,



విష్ణువర్ధన్, గోపాలకృష్ణ, సుధాకర్, సంపత్ కుమార్, శ్రీను, మల్లేష్ ఉన్నారు.

మైసిగండిలో ఘనంగా వినాయక నిమజ్జనం





నవతెలంగాణ-ఆమనగల్

కడ్తాల్ మండలంలోని మైసిగండి గ్రామంలో వినాయక చవితి సందర్భంగా కొనసాగుతున్న గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం వినాయక నిమజ్జన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విఘ్నేశ్వరుల వద్ద నిర్వహించిన కార్యక్రమాల్లో సీడబ్ల్యూసీ సభ్యులు, ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ చల్లా వంశీచంద్ రెడ్డి, కల్వకుర్తి శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం టీపీసీసీ కార్యవర్గ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన లడ్డూల వేలం పాటలో పెద్ద వినాయకుని లడ్డూ అత్యధిక ధర పలికింది. స్థానిక నాయకులు జాటావత్ రమేష్ నాయక్ అత్యధికంగా పాట పాడి రూ.3.50 లక్షలకు పెద్ద వినాయకుని లడ్డూను కైవసం చేసుకున్నారు. అనంతరం జరిగిన వినాయక నిమజ్జనంలో చిన్నా పెద్దా అనే తేడా లేకుండా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వినాయక కమిటీ చైర్మెన్ కేతావత్ హీరాసింగ్ నాయక్, మాజీ ఎంపీపీ కమ్లి మోత్యా నాయక్, మాజీ సర్పంచ్ తులసి రామ్ నాయక్, శేఖర్ గౌడ్, నాయకులు గూడూరు శ్రీనివాస్ రెడ్డి, యాట నర్సింహ ముదిరాజ్, బిచ్యా నాయక్, డోకూరి ప్రభాకర్ రెడ్డి, జగన్, జవాహర్ లాల్ నాయక్, రెడ్యా నాయక్, దుద్యనాయక్, సక్రి, రాజునాయక్, రాము నాయక్, తులసి రామ్‌నాయక్, పత్య నాయక్, సృజన్, సాయి, రాందాస్ నాయక్, బోని శంకర్, స్టాలిన్ కిషన్, వినోద్ నాయక్ పాల్గొన్నారు.









వినాయక నిమజ్జన ఏర్పాట్లు పరిశీలన

- భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలి
- మోకిలా సీఐ వీరబాబు, ఎస్ఐ కోటేశ్వరరావు

నవతెలంగాణ-శంకర్‌పల్లి

శంకర్‌పల్లిలోని మోకిలా వినాయక నిమజ్జనానికి చేస్తున్న ఏర్పాట్లను మోకిలా సీఐ వీరబాబు, ఎస్ఐ కోటేశ్వరరావు, మోకిలా గ్రామ పెద్దలతో కలిసి సోమవారం పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ శంకర్‌పల్లి , మోకిలా చుట్టు పక్కల గ్రామాల వారిగా జరుగుతున్న నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లను పరిశీలించినట్టు తెలిపారు. ప్రధానంగా ఉన్నటువంటి మూసి వాగు పరిశీలించినట్టు వెల్లడించారు. నిమజ్జనం చేసే వద్ద క్రేన్లను ఏర్పాటు చేయాలా వద్దా అని ఆలోచిస్తున్నట్టు వెల్లడించారు. అదేవిధంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా లైటింగ్ ఏర్పాటు కూడా చేస్తున్నట్టు తెలిపారు. వినాయకులను విగ్రహాలను దృష్టిలో పెట్టుకుని భారీ క్రేన్లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. నిమజ్జన సమయంలో ప్రజలు భక్తి భావంతో శోభయాత్ర జరపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ అధ్యక్షుడు గౌండ్ర సత్యం, ఎం.లింగం, కుశలయ్య, జి.రాములు, శ్రీశైలం, ఎం.వెంకట్, కె. రాజు, కె. యాదయ్య, సిహెచ్. కృష్ణ సిబ్బంది తదితరులున్నారు.

బైక్, డీసీఎం ఢీకొనడంతో ఇద్దరికి తీవ్రగాయాలు





నవతెలంగాణ-కేశంపేట

స్ప్లెండర్ బైకును డీసీఎం ఢీకొనడంతో ఇద్దరి వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన కేశంపేట మండలం గాంధీ శంకర్‌పల్లి గ్రామ సమీపంలో రహదారిపై సోమ వారం చోటు చేసుకుంది. తలకొండపల్లి గ్రామానికి చెందిన పసునూరి శ్రీధర్ చారి, కేశంపేట గ్రామానికి చెందిన దిదియ్యాల శివ కలిసి తలకొండపల్లి నుంచి టీఎస్ 06 ఇఇ 7740 నెంబర్ ఉన్నస్ప్లెండర్ బైక్ పై వెళ్లుతున్నారు. గాంధీ శంకర్‌పల్లి సమీపంలో రాగానే రహదారిపై ఏపీ 22 టీఏ 0076 ఉన్న డీసీఎం అతివేగంగా వచ్చి ఢీకొనడంతో వారిద్దరికీ తీవ్ర గాయాలు అయ్యాయి. విషయము తెలుసు కున్న కుటుంబ సభ్యులు శ్రీధర్ చారి, శివలను చికిత్స నిమిత్తం అంబు లెన్స్‌లో షాద్ నగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తర లించారు. మెరుగైన చికిత్స కోసం బుగ్గారెడ్డి ఆస్పత్రికి తరలించారు.

డీసీఎం డ్రైవర్ తుమ్మ కృష్ణయ్య అతివేగంగా డీసీఎంను నడుపడంతో ఈ ఘటన చోటు చేసు కుందనీ, ఆ వ్యక్తిపై చట్ట రీత్యా చర్యలు తీసుకుని, తమకు తగు న్యాయం చేయాలని బాధితుడు శివ సోదరుడు దిదియాల మహేష్ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ రాజ్‌కుమార్ తెలిపారు.



ప్రధాన మంత్రి మోడీని దీవిస్తున్న భరతమాత చిత్రం..!

నవతెలంగాణ-కొడంగల్

దౌల్తాబాద్ మండల పరిధిలోని యాంకి గ్రామానికి చెందిన డాక్టర్. సున్నపు అశోక్ ప్రధాని మోడీకి విభిన్నంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం దేశ ప్రధాని నరేంద్ర మోదీ 74వ జన్మదినోత్సవన్ని పురస్కరించుకొని తన జేబులో ఉన్న కలంతో మోదీని దీవిస్తున్న భరతమాత ఊహ చిత్రన్ని గీసి తన కళాభిమానాన్ని ప్రత్యేకంగా చాటుకున్నారు. ఈ సందర్భంగా అశోక్ గీసిన కార్టున్ బొమ్మ చూపరులను ఎంతగానో ఆకట్టుకుంటుంది. ఈ చిత్రాన్ని చూసిన పలువురు స్థానికులు

వినాయక పూజలో పలువురు నేతలు



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

కొండాపూర్ డివిజన్ పరిధిలోని అంజయ్యనగర్ సాగర సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి పూజా కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులతో నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి వి.జగదీశ్వర్ గౌడ్ పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు సయ్యద్‌గౌస్, భరత్, తెలంగాణ సాగర సంఘం అధ్యక్షులు శేఖర్‌సాగర్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు రవిసాగర్, నాయకులు విక్రమ్‌చారి, చంద్రకాంత్, శివగౌడ్, చెన్నయ్యసాగర్, నర్సింహ సాగర్, రవిసాగర్, రాజుసాగర్, సురేష్ సాగర్, సీతారాంసాగర్, మన్యం కొండసాగర్, శ్రీను సాగర్, ఆంజనేయులు సాగర్, రవీందర్‌సాగర్, కృష్ణసాగర్, నడిపి ఆంజనేయులు సాగర్ తదితరులు పాల్గొన్నారు.

మియాపూర్‌లో ఘనంగా గణపతి పూజలు



నవతెలంగాణ-మియాపూర్

మియాపూర్‌లోని మెట్రో లాస్ట్ పిల్లర్ వద్ద యోషితా హౌసింగ్ ఇన్ఫ్రా వారు 10వ రోజు ఘనంగా అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు.మొదటి రోజు నుండి మొదలైన అన్నప్రసాదం పదవ రోజుకి చేరుకుంది. ఏటా తమ సంస్థ వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహిస్తామని అందులో భాగంగా అన్నదానం, పూజల అనంతరం ప్రసాదం అందజేస్తామని యోషిత హౌసింగ్ అండ్ ఇన్ఫ్రా ఎండీ కమలాకర్ తెలిపారు. కార్యక్రమంలో మియాపూర్ సీఐ దుర్గ రామలింగ ప్రసాద్, ఎస్సై వెంకటేశ్వర్లు, గనాది వెంకట్ పాల్గొన్నారు.

హామీలు అమలు చేస్తున్న ప్రభుత్వం

- కాంగ్రెస్ నాయకులు కొర్ర శ్రీనివాస్ నాయక్
- రూ.500 కే గ్యాస్ సిలిండర్ పంపిణీ



నవతెలంగాణ-మంచాల

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎంపీపీ కొర్ర శ్రీనివాస్ నాయక్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని లోయపల్లి గ్రామంలో రూ.500కే గ్యాస్ సిలిండర్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలకు సోమవారం రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకం అమలు చేశారని తెలిపారు. మహిళలకు ఫ్రీ బస్సులు, ప్రతి కుటుంబానికీ రాజీవ ఆరోగ్యపథకం కింద రూ. 10లక్షలు, గృహజ్యోతి పథకం కింద ఇంటికి 200 యూనిట్లు విద్యుత్ ఫ్రీ, రైతులకు రూ.2 లక్షల వరకు రుణ మాఫీ, అక్టోబర్‌లో రైతు భరోసా కింద ఎకరం రూ.7500లు, ఇండ్లు లేని నిరుపేదలకు ఒక్కొక్కరికీ రూ.5 లక్షలు ఇస్తారని తెలిపారు. సీఎం.రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగా రెడ్డిల సహకారంతో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు చెరుకు గణేష్‌గౌడ్, బావికాడి వెంకటేష్‌గౌడ్, నూతన గంటి లింగయ్య, భీముడు, తదితరులున్నారు.

'పాలకులకు ఉద్యమకారుల కుటుంబాల ఉసురుముడుతుంది'



నవతెలంగాణ-దోమ

తెలంగాణ ఉద్యమకారుల కుటుంబాల ఉసురు తెలంగాణ పాలకులకు ముడుతుందనీ తెలంగాణ ఉద్యమ వేదిక రాష్ట్ర కమిటీ నాయకులు అన్నారు. జిట్ట బాలకృష్ణా రెడ్డి సంతాప సభలో ఆయన మాట్లాడుతూ.. జిట్ట బాలకృష్ణారెడ్డికి ఏదో ఒక పదవి దక్కినా ఇంకొక 20 ఏండ్లు బతికేవాడని, తెలంగాణ ఉద్యమ వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రామన్న అన్నారు. నేడే ఉద్యమకారుల గురించి బీఆర్ఎస్ నేడు పాలిస్తున్న కాంగ్రెస్ ఉద్యమకారుల గురించి ఆలోచించాలని మరొక్కసారి తెలంగాణ ఉద్యమ వేదిక విజ్ఞప్తి చేస్తుందన్నారు. ఉద్యమకారుల గురించి అన్ని పార్టీలు చర్చించాలని కోరుతూ జిట్ట బాలకృష్ణారెడ్డికి కన్నీటి నివాళులర్పించారు. కార్యక్రమంలో హర్యాన గవర్నర్ బండారు దత్తాత్రేయ, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మలిదశ ఉద్యమ నేత డాక్టర్ చెరుకు సుధాకర్, మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి, మాజీ హోంశాఖ మంత్రులు మహమూద్ అలీ, మాజీ ఎమ్మెల్యే చిదమర్తి లింగయ్య, శేఖర్ రెడ్డి, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు దాసోజుల శ్రావణ్, పల్లెరవి గౌడ్, బీఆర్ఎస్ కాంగ్రెస్ బీజేపీ రాష్ట్ర నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు తెలంగాణ ఉద్యమ వేదిక రాష్ట్ర కమిటీ నాయకులు కర్రసునీల్, బాబురావు, శివరాములు, నిమ్మలవీరన్న, జాంగిర్, ప్రసాద్, కోమ్రెడ్డి మురళి, తెలంగాణ ఉద్యమ వేదిక అన్ని జిల్లాల అధ్యక్షులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీపీ గణేష్ మండపాల సందర్శన



నవతెలంగాణ-యాచారం


మండల పరిధిలోని నంది వనపర్తిలో నెలకొల్పిన గణేష్ మండపాలను మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు సోమవారం సందర్శించారు. అనంతరం గణేష్ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణేష్ మండపాల నిర్వాహకులు మాజీ ఎంపీపీ వెంకటేశ్వర్లును శాలువాతో ఘనంగా సన్మానించారు. శాలివాహన యువజన సంఘం గణేష్ మండప నిర్మాణానికి మూడేడ్ల వెంకట్ రెడ్డి 50 బస్తాల సిమెంటును ఆర్థిక సాయంగా అందించారు. అనంతరం కుమ్మరి సంఘం పెద్దలు వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

హాఫిజ్ పేట్‌లో ప్రశాంతంగా నిమజ్జనం



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

ఓల్డ్ హాఫీజ్పేట్‌లోని హాఫీజ్ పేట్ చేరులో పెన్సిల్ ఆర్టిస్ట్ సోదరులు చిట్ల కుందన్ ముదిరాజ్, కార్తీక్ ముదిరాజ్, సాయి, మని, శివాజీ, భను వారి మిత్ర బృందం శ్రీ గణేష్ నిమజ్జనంలో పాల్గొన్నారు.



పరిగి పట్టణ కేంద్రంలోని బార్పేట్‌లోని శివాజీ సేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ గణనాథుని సోమవారం నిమజ్జనం చేశారు. వినాయకుని మొదటి లడ్డును టి విజయ్ కుమార్ రూ.లక్ష 6 వేలకు కైవసం చేసుకున్నారు. పి.బాలకృష్ణారెడ్డి రూ.61,111 లకు కైవ సం చేస్తున్నారు.

నవతెలంగాణ-పరిగి

గందరగోళంగా శేరిలింగంపల్లి రాజకీయం

- ఎమ్మెల్యేలా..వీధి రౌడీలా అంటున్న ప్రజలు
- పాలనపై లేని శ్రద్ధ
- వ్యక్తి గత దాడులకు సిద్ధమైన నేతలు



ఇటీవల ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటివద్ద చోటుచేసుకున్న ఉద్రిక్త పరిస్థితి

నవతెలంగాణ-శేరిలింగంపల్లి

రాజకీయం అంటేనే ప్రజల్లో ఒక విధమైన భావన ఉంది. దాన్ని నిజం చేసేలా రాజకీయ నాయకులు వ్యవ హరిస్తున్నారు. అభివృద్ధిలో హైటెక్ నియోజకవర్గంగా పేరుగాంచిన శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇప్పుడు ఇద్దరు ఎమ్మెల్యేలు ప్రవర్తిస్తున్న తీరుతో అంతే పేరు మారు మోగుతుంది. రాష్ట్ర రాజకీయా లను ఒక ఊపు ఊపిన ఘటన శేరిలింగంపల్లి నియోజకవర్గంలో జరిగిన విషయం తెలిసిందే. స్థానిక ఎమ్మెల్యేతో పాటు హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కూడా ఇదే ప్రాంతంలో నివసిస్తుండడంతో గొడవకు ముఖ్య కారణమైంది. బీఆర్ఎస్ నుండి గెలిచిన ఇద్దరు ఎమ్మెల్యేలు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే స్థానిక ఎమ్మెల్యే అందులో చేరాడు. ఇటీవల పీఏసీ చైర్మెన్‌గా ఎన్నికైన గాంధీ తాను బీఆర్ఎస్‌కు రాజీనామా చేయలేదని ప్రకటించాడు. అలాంటప్పుడు కాంగ్రెస్ కండువా ఎందుకు కప్పుకున్నా వాని గాంధీ ఇంటిపై గులాబీ జెండా ఎగుర వేస్తామని కౌసిక్ రెడ్డి ప్రకటించడంతో ఇద్దరి మధ్య గొడవ పెరి గింది. గాంధీ ఇంటికి వెళ్తానని కౌసిక్ రెడ్డి ప్రకటించ డంతో ఆవేశానికి లోనైన గాంధీ వర్గం 'నువ్వేంది మా ఇంటికొచ్చేది మేమే వస్తాం' అని కార్పొరేటర్లు అనుచరులతో కలిసి గాంధీ, కౌశిక్ రెడ్డి ఇంటిని ముట్టడించడానికి వెళ్లి నానా హంగామా చేశారు. ఇదంతా తెలుసుకున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు పలువు రు ఎమ్మెల్యేలు కౌసిక్ రెడ్డి ఇంటికి వెళ్లి జరిగిన పరిస్థితి ని తెలుసుకున్నారు. అనంతరం గొడవ పెద్దది కాకూడదని గచ్చిబౌలి పోలీసులు బీఆరెఎస్ నేతలను అరెస్ట్ చేసి సుదూర పోలీస్ స్టేషన్‌కు తరిలించి వదిలేశారు. దీన్ని మరింత సీరియస్‌గా తీసుకున్న బీఆర్ఎస్ నేతలు గాంధీపై కక్ష తీర్చుకోవడానికి ప్రణాళికలు సిద్ధం చేసు కొని ఎలాగైనా గాంధీ ఇంటిని ముట్టడించడానికి సిద్ధమ వుతున్నారు. ఏ రోజు ఏం జరుగుతుందోనని పోలీసులు గాంధీ ఇంటి చుట్టూ గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

తమ్మలోనిగూడలో మురికి నీటితో ఇబ్బందులు

- తాగునీటి పైపులో మురికి నీరు కలుస్తుందని మండిపాటు
- ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు
- వచ్చే కంపు భరించలేకపోతున్నామని ఆవేదన
- సమస్యను పరిష్కరించాలని సీపీఐ(ఎం) నాయకుడు జంగారెడ్డి డిమాండ్



నవతెలంగాణ-యాచారం

మండల పరిధిలోని తమ్మలోనిగూడ ఎల్లమ్మ ఆల యం దగ్గర మురికి నీరు ఏరులై పారుతుంది. దాని పక్కనే ఊరిలోకి వచ్చే తాగునీటి పైపులైన పగిలి మురికి నీరు కలుస్తుందని సీపీఐ(ఎం) నాయకుడు శీలం జంగారెడ్డి సోమవారం తెలిపారు. తాగునీటి పైపులైన్‌లో మురికి నీరు కలిసి నిత్యం గ్రామస్తులు జ్వరం, వాంతులతో ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. వచ్చే మురికి నీటి కంపు వాసనతో భరించలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ సెక్రెటరీ దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ఏ మురికి నేటితో నిత్యం దోమల బెడద విపరీతంగా ఉందని తెలిపారు. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా అధికారుల నుంచి స్పందన రావడంలేదని చెప్పారు. ఏ మురికి నీరు గ్రామంలో సరఫరా అయ్యే వాటర్ పైప్‌లైన్ లీకేజీ ద్వారా అందులో కలుస్తున్నాయని గుర్తు చేశారు. దీంతో గ్రామ ప్రజలు రాకపోకలకు ఏ మురికి నీరు ఇబ్బందిగా మారిందని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా గ్రామ సెక్రెటరీ, సంబంధిత అధికారులు ఏ మురికి నీటి సమస్యకు పరిష్కారం చూపాలని జంగారెడ్డి డిమాండ్ చేశారు. ఈ సమస్యను పరిష్కరించకుంటే కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

రాజేంద్రనగర్ మసీదులో రక్తదాన శిబిరం

- చిల్కూరు బాలాజీ అర్చకులు రంగరాజన్ హాజరు
- వెల్లివిరిసిన మత సామరస్యం



నవతెలంగాణ-రాజేంద్రనగర్

మత సామరస్యం వెల్లివిరిసింది. సర్వమత సమానత్వంపై సానుకూల సందేశాన్ని పంపింది. సర్వమత సౌభ్రాతత్వాన్ని చాటి చెప్తూ హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మిలాద్ ఉన్ నబీ సందర్భంగా రాజేంద్రనగర్‌లోని మసీదు ఈ ముహమ్మద్ హుస్సేన్ వద్ద ఈ రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరానికి చిల్కూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు సీఎస్ రంగరాజన్ ఆలయ సిబ్బందితో కలిసి వచ్చారు. ఈ శిబిరంలో హిందూ, ముస్లింలు రక్తదానం చేశారు. రాష్ట్ర ఎంఎన్‌జే క్యాన్సర్ ఆస్పత్రిలో క్యాన్సర్‌తో బాధపడుతున్న చిన్నారుల కోసం రక్తాన్ని సమీకరించేందుకు ఈ రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ ఆస్పత్రిలో ప్రతిరోజూ దాదాపు వంద యూనిట్ల రక్తం అవసరమవుతుంది. ఇక్కడ సంవత్సరానికి దాదాపు 2500 పెద్ద, 4000 చిన్న శస్త్రచికిత్సలు జరుగుతాయి. చికిత్స సమయంలో రోగులకు రక్తమార్పిడి అవసరం పడుతుంది. క్యాన్సర్‌తో బాధపడుతున్న పిల్లలకు కీమోథెరపీ చేస్తున్నప్పుడు తరచూ రక్తమార్పిడి అవసరం. మెజారిటీ హిందూ కమ్యూనిటీ, ప్రధాన మైనారిటీ కమ్యూనిటీ మధ్య మతసామరస్యం, శాంతిని ప్రోత్సహించడంలో భాగంగా హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్, చిల్కూర్ బాలాజీ ఆలయం 5 ఏండ్లుగా కలిసి పని చేస్తుంది. సంఘ సంస్కర్తలు ఆలయ అర్చకులు రంగరాజన్, హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ముజ్తబా అస్కారీ ఇద్దరూ ఓయూలో ఇంజనీరింగ్ బ్యాచ్ మేట్స్, పూజారికి రాఖీ కట్టిన సమయంలో దళిత మహిళకు వినికిడి యంత్రాలు అవసరమైన మహిళకు విషయంలో ఒకరికొకరు కనెక్ట్ అయ్యారు. 2019లో హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ ఈ వినికిడి యంత్రాలను స్పాన్సర్ చేసింది. అప్పటి నుంచి వీరిద్దరూ విశ్వాసంతో సంబంధం లేకుండా వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం సామాజిక సంక్షేమ కార్యక్రమాలపై దృష్టి పెట్టారు. ఈ సందర్భంగా చిల్కూరు బాలాజీ ప్రధాన ఆలయ అర్చకులు రంగరాజన్ మాట్లాడుతూ..ముస్లిం సోదరుల కృషి అభినందనీయమన్నారు. రక్తదానం ఎంతో మంది జీవితాలను రక్షిస్తుందన్నారు. అత్యున్నత మానవీయ విలువలు, దయను బోధించిన ఇస్లాం ప్రవక్త జన్మదినోత్సవం కంటే గొప్ప రోజు ఏదీ ఉండదన్నారు. ఈ శిబిరంలో హిందువులు కూడా ముందుకు వచ్చి రక్తదానం చేయడం సంతోషదాయకం అన్నారు. హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ ముజ్తబా హసన్ అస్కారీ మాట్లాడుతూ.. 10 ఏండ్లుగా ఈ క్యాన్సర్ ఆస్పత్రితో కలిసి పని చేస్తున్నామన్నారు. ఆస్పత్రి బ్లడ్ బ్యాంక్‌పై చాలా భారం ఉందన్నారు. ఈ రోజు చైల్డ్ క్యాన్సర్ రోగుల కోసం కనీసం 200 యూనిట్ల రక్తాన్ని దానం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఈ రక్తం ఆస్పత్రిలో ఉన్న రోగులకు ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు.

మర్పల్లి మండలంలో ఘనంగా మిలాద్ ఉన్ నబీ



నవతెలంగాణ-మర్పల్లి

మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో సోమవారం ప్రేమ సహనం శాంతి ప్రబోధించిన మొహమ్మద్ ప్రవక్త జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులు శాంతియుతంగా పెద్ద ఎత్తున వీధుల్లో భక్తిశ్రద్ధలతో ర్యాలీలు నిర్వహించారు. మండల కేంద్రంలో నూర్ మజీద్ నుండి మైబు సుభాని దర్గా మీదుగా సయ్యద్ పటేల్ దర్గా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో పెద్దలు యువకులు పాల్గొన్నారు

ఓజోన్ పరిరక్షణ అవగాహనా దినోత్సవం



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

ఈ సృష్టిలో సమస్త జీవకోటికి జీవాధారం ఓజోన్‌తోనే' అని ఆచార్య డి. కిషోర్ కుమార్ అన్నారు. ప్రపంచ ఓజోన్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యవంలో గచ్చిబౌలి డివిజన్ పరిధిలో గల జవహర్ నవోదయ విద్యాలయనందు విద్యార్థినీ విద్యార్థులకు అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆచార్య. కిషోర్ కుమార్ సెంటర్ ఫర్ ఎర్త్, ఏషియన్ అండ్ ఎట్మాస్ఫియర్ సైన్సెస్, కేంద్రీయ విశ్వ విద్యాలయం, హైదరాబాదు వారు విచ్చేసి ఆయన మాట్లాడుతూ ఓజోన్ పొర యొక్క ప్రాముఖ్యత దానిని రక్షించవలసిన ఆవశ్యకత పై అవగాహన పెంచడానికి ఐక్యరాజ్యసమితి వారు ప్రతి సంవత్సరం ఒక నినాదంతో నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రపంచ దేశాలు సెప్టెంబర్ 1వ తేదీ 2022వ సంవత్సరంన కిగాలీ ఎమండ్‌మెంట్‌ను అంగీకరిం చాయి. దీని ప్రకారం హెచ్‌సిఎఫ్. ఏ. వాడకం తగ్గించడం హెచ్‌సిఎఫ్ఏ. వాతావరణంలోకి ప్రవేశించకుండా అరికట్టడం. తద్వారా భూ తాపాన్ని తగ్గించడం. ఓజోన్ పొర సూర్యుని నుండి వచ్చే హానికరమైన అతినీలలోహిత కిరణాల నుండి భూమిని రక్షించే కవచంగా పనిచేస్తుంది. అడవులను నరికి వేయడం, కాలుష్యం పెరగడం వలన ఓజోన్ వాయువు రోజురోజుకూ తగ్గి పోతుంది. దీనివలన భూతాపం పెరగడం, వానలు కురవకపోవడం వంటి అనర్థాలను మనం ఎదుర్కొంటున్నాము. జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ డి. విజయ భాస్కర్ అధ్యక్షత వహించారు. పిల్లలందరిచేత ఓజోన్ పరిరక్షణకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మిత్రి, అధ్యాపకుడు శ్రీనివాసరావు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అమ్మయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు.

దాడి చేసిన వ్యక్తులపై పోలీసులకు ఫిర్యాదు, కేసు నమోదు

నవతెలంగాణ-శంషాబాద్

దాడి చేసి గాయపరచిన వ్యక్తులపై కేసు నమోదైన ఘటన శంషాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం జరిగింది. స్టేషన్ హౌస్ ఆఫీసర్ కె. నరేందర్ రెడ్డి దగ్గర తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని కాచారం గ్రామానికి చెందిన కుమ్మరి శైలజ, ఆమె భర్త సురేష్ తమ 4 నెలల పాపతో కలిసి ఊట్‌పల్లిలో వున్న సురేష్ వాళ్ల బాబాయ్ రవీందర్ ఇంటికి వచ్చారు. ఆదివారం 15వ తేదీ సాయంత్రం 06:30 గంటల సమయంలో ఊట్‌పల్లి గ్రామానికి చెందిన కుమ్మరి ఆరవింద్, కుమ్మరి ప్రదీప్‌లు కలిసి రవీందర్ ఇంటికి వచ్చారు. వారు సురేష్‌ను బూతు మాటలు తిడుతుంటే ఎందుకు మమ్మల్ని తిడుతున్నార ని అతను ప్రశ్నించాడు. కోపోద్రిక్తులైన వారిద్దరితో పాటు మరికొందరు కలిసి సురేష్ తలపై ఒక పైప్‌తో కొట్టడం వల్ల అతని తలకు రక్తగాయాల య్యాయి. అడ్డుకోబోయిన భార్య శైలజను కొట్టడమే కాకుండా 4 నెలల పాపను చంపుతామని బెదిరించి కారు అద్దాలు పగల గొట్టారు. దీంతో ఆమె కుమ్మరి అరవింద్, ప్రదీప్, మరికొంత మంది పై చర్య తీసుకోవాలని కోరుతూ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నిమజ్జనోత్సవాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలి

- బీఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్‌చార్జి పి. కార్తీక్‌రెడ్డి



నవతెలంగాణ-శంషాబాద్

గణపతి నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా నిర్వహిస్తున్న నిమజ్జనోత్సవం ప్రశాంతంగా జరుపుకోవాలని బీఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ పి. కార్తిక్ రెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి శంషాబాద్ మండల పరిధిలోని కవ్వగూడ, నర్కూడ, చౌదరిగూడ గ్రామాల్లో ప్రతిష్ఠించిన గణపతులను ఆయన స్థానిక నాయకులతో కలిసి సందర్శించారు. మండపాల నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయాలలో భక్తి శ్రద్ధలతో ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మల్కారం పీఏసీఎస్ చైర్మెన్ బుర్కుంట సతీష్, డైరెక్టర్ హెచ్. శివాజీ, సీ హెచ్ రాజేందర్, వెంకట్ రెడ్డి, భాస్కర్ రమేష్ బి. మహేష్ నీరటి కృష్ణ, మురళి, బూర్కుంట గోపాల్ బూర్కుంట సంజీవ, నాగేష్, మహేష్ యాదవ్, కొమ్ము గోపాల్, కొమ్ము జంగారావు కుక్కల సుదర్శన్ ప్రశాంత్ మామిళ్ళ మల్లేష్ యాదవ్, ప్రభాకర్ పాల్గొన్నారు.



గణపయ్యకు ఘనంగా పూజలు



నవతెలంగాణ-కుల్కచర్ల

మండలం ఇప్పాయిపల్లి గ్రామంలో హిందూ ఉత్సవకమిటీ ఆధ్వర్యంలో గణపయ్యకు ఘనంగా పూజలను నిర్వహించారు. నవరాత్రుల సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమాలను, సంప్రదాయ పద్ధతిలో భజనలను నిర్వహిస్తూన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు,గ్రామా ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ కాలనీ లడ్డును రూ.51 వేలకు దక్కించుకున్న తక్కలి శేఖర్

నవతెలంగాణ-మర్పల్లి

మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీ మండపంలో ఏర్పాటు చేసిన గణేష్ లడ్డును ఆదివారం రాత్రి జరిగిన వేలంపాటలో రూ.51 వేలకు తక్కలి శేఖర్ దక్కించుకున్నారు. అనంతరం ప్రశాంతవాతావరణంలో గణపతి ని నిమజ్జనాన్ని చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులంతా పాల్గొన్నారు.

